# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

మంగళవారం | 22 ఏప్రిల్ 2025 | పేజీలు 8


**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 21:** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు భూ భారతి చట్టం చుట్టంగా మారబోతుందని..ఈ విషయం రైతులకు, ప్రజలకు త్వరలోనే తెలుస్తుందని రెవెన్యూ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మేడ్చల్ మండలం అత్వేలి గ్రామం జిఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సుకు మంత్రి పొంగులేటి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముందుగా ధరణిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. వారి సమస్యల నన్నింటికి, భూ భారతిలో పరిష్కారం దొరుకుతుందని ధైర్యాన్ని నింపారు.. అవసరమైన మేరకు రైతులు, ప్రజల సలహాలు సూచనలు కూడా ఈ చట్టంలో పొందుపరుచనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.. ఇకపై గ్రామాలలో మీ సమస్యలు తెలుసుకోవడానికి రెవెన్యూ అధికారులే మీ ఇంటి వద్దకు వస్తారని అన్నారు.. చెప్పులు అరిగేలా ఆఫీసుల చుట్టూ తిరిగే అవసరం ఇక మీదట ఉండదని మంత్రి స్పష్టం చేశారు..

-2 లో





రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్ గౌతమ్..

- భూ భారతి చట్టం ఏంటో ప్రజలకు త్వరలోనే తెలుస్తుందన్న మంత్రి..
- ధరణీలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకి భూభారతిలో పరిష్కారం..
- వీలైనంత వరకు,రైతుల, ప్రజల సలహాలు, సూచనలను ఈ చట్టంలో పొందుపరుస్తాం..
- ఎమ్మార్వో స్థాయి నుండి సీసీఎల్ఏ వరకు అధికారాలు హక్కులు కల్పించాం..!
- సమస్యలపై ఎవరికైనా అప్పీల్ చేసుకోవచ్చన్న మంత్రి పొంగులేటి..
- ఇకపై రిజిస్ట్రేషన్ చేసేటప్పుడే తప్పనిసరిగా సర్వే మ్యాప్ ఉంటుంది..
- వీఆర్ఏల వ్యవస్థను పునరుద్దరిస్తామని, సర్వేయర్‌లను నియమిస్తామన్న మంత్రి..



# ప్రజలకు చుట్టంగా మారబోతున్న..!

# భూ భారతి చట్టం..!

మేడ్చల్ అత్వేలిలో భూ భారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి..

## ధరణీ బాధితులకు.. భూ భారతిలో పరిష్కారం: కలెక్టర్ గౌతమ్..

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ప్రభుత్వం పలు విధాలుగా ఆలోచించి ధరణిలోని సమస్యలను తొలగించి భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని, దీంతో ప్రతి ఒక్కరి భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు.. ధరణిలో సమస్యలను, దాని వల్ల నష్టపోయిన వారికి మేలు చేయాలనే సదుద్దేశ్యంతోనే ఈ ప్రభుత్వం ఎంతో కృషి చేసి, భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు.. అనుభవజ్ఞులైన పదవీవిరమణ పొందిన ఉద్యోగులు, నిపుణులతో చర్చించి ప్రభుత్వం ఈ చట్టాన్ని రూపొందిందని మంత్రి అన్నారు.. ధరణిలో రెవెన్యూ అధికారులకు ఎలాంటి అధికారలు, హక్కులు లేకుండా, ప్రతి సమస్యకు కోర్టుకు వెళ్లవలసి ఉండేదని..! ప్రతి ఒక్కరు కోర్టుకు వెళ్లలేనందున అధిక సంఖ్యలో సమస్యలు మిగిలిపోయాయని కలెక్టర్ గౌతమ్ తెలిపారు..



# ఏసిబి వలలో..అవినీతి జలగలు..

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏడుగురు అధికారులు ఏసిబికి చిక్కారు..



- లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకి పట్టుబడిన మణుగూరు సిఐ..
- సీఐకి మీడియేటర్‌గా వ్యవహరించిన ఓ టీవీ రిపోర్టర్ అరెస్ట్..
- మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీకి చెందిన ముగ్గురు ఏసిబి వలలో..
- డీఈఈ సుదర్శన్, అండ్ వర్క్ ఇన్‌స్పెకర్‌లు (ఔట్ సోర్సింగ్) వి.రాకేష్, వి.సురేష్..
- నిజామాబాద్ పంచాయతి రాజ్ ఏఈఈ 7,500 లంచంతో పట్టుబడిన శ్రీనివాస్..
- జనగాం జిల్లా చిలుపూర్ మండల్‌లో రూ.26 వేలు తీసుకుంటూ పట్టుబడిన ఆర్ఐ వినీత్.

-4 లో

# మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణిలో..

# 106 ఫిర్యాదులు..

- డిఆర్ఓ హరిప్రియతో కలిసి అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అర్జీల స్వీకరణ..
- ఫిర్యాదు దారుల సమక్షంలోనే సంబంధిత అధికారులకు దరఖాస్తుల అప్పగింత..
- అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని ఆదేశాలు..

-3 లో



# ప్రజలకు చుట్టంగా మారబోతున్న..! భూ భారతి చట్టం..!





కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్..

**భూభారతి చట్టం ద్వారా రెవెన్యూ అధికారులకు మరింత బాధ్యత పెరిగింది.. ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని, ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు వక్తలు తెలిపారు. భూ భారతి 2025 చట్టంలో 23 సెక్షన్‌లు, 18 నిబంధనలు ఉన్నాయి.. భూ సమస్యల పరిష్కారానికి రెండంచెల అప్పీల్ వ్యవస్థతో రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోంది.. ఇంటి స్థలాలు, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ వివరించారు..**

## వీఆర్‌ఏల వ్యవస్థ పునరుద్ధరించి.. సర్వేయర్‌ల నియామకం..

రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడానికి వీఆర్‌ఏ వ్యవస్థను పునరుద్ధరిస్తామని, సర్వేయర్‌లను నియమిస్తామని మంత్రి పొంగులేటి స్పష్టంచేశారు.. చట్టంలో సాదా బైనామా అంశాన్ని భూధార్ న్యాయ భూ సమస్యలపై న్యాయ వ్యవస్థను పొందుపరచడం జరిగిందని, దీనివల్ల రైతులకు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు.. ఎమ్మార్వో స్థాయి నుండి సీసీఎల్‌ఏ స్థాయి వరకు అధికారులకు సర్వ హక్కులు కల్పించామని పేర్కొన్నారు.. ఇంత మందిలో మీరు ఎవరికైనా అప్పీల్ చేసుకోవచ్చని సూచించారు.. ఇకపై రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు తప్పనిసరిగా సర్వే మ్యాప్ ఉంటుందని అన్నారు.. ప్రజలకు మంచి పని చేసే అవకాశం ఈ ప్రభుత్వానికి వచ్చిందని, ఈ చట్టం వలన అధికారాలే కాకుండా తప్పు చేసిన వారిని శిక్షించే అధికారం కూడా ఈ చట్టంలో ఉందన్నారు..

## సమగ్రమైన వివరాలతో "భూధార్": అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

వీఆర్‌ఓ వ్యవస్థను రూపుమాపిన కారణంగా ఉత్పన్నమైన సమస్యలను..! ఇప్పుడు గ్రామ పరిపాలనాధికారి నియామకాలతో పరిష్కృతం అవుతమవుతుందని మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి అన్నారు..గ్రామ సమస్యలు తహశీల్దార్ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుంది.. అదేవిధంగా భూ భారతిలో "ఆధార్" తరహా భవిష్యతులో శాటిలైట్ ఆధారంగా భూమికి సంబంధించి సర్వే నిర్వహించిన కొలతలు, హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో 'భూధార్' తీసుకు రాబోతుందని ఆయన వివరించారు.. తద్వారా పకడ్బందీగా మ్యాపింగ్ ఉంటుందని అడిషనల్ కలెక్టర్ తెలిపారు.. ఈ భూధార్ విజయవంతమైతే భవిష్యత్తు తరాలకు ఏలాంటి భూ ఆక్రమణ సమస్యలు ఉండబోవన్నారు..

## త్వరలో సర్వేయర్‌ల నియామకం..

ఈ భూ భారతి చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడింది, భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్‌కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే నిర్వహించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.. ఇందుకుగాను అధిక సంఖ్యలో సర్వేయర్‌లు అవసరమని, త్వరలోనే వేల సంఖ్యలో సర్వేయర్‌లను నియమించేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందని తెలిపారు. భూ భారతి ద్వారా ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేస్తామని అన్నారు.. ఈ అవగాహన సదస్సులో నిపుణులు భూభారతి చట్టంపై "పవర్ పాయింట్" ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పిస్తారని, తర్వాత చట్టంలో ఏముందో అనే విషయాన్ని ప్రతి గ్రామంలో అందరికి అర్థమయ్యేలా అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేస్తారు..

## తహశీల్దార్ నుండి సీసీఎల్‌ఏ వరకు సర్వ హక్కులు..

ఈ చట్టంతో కోర్టులకు వెళ్లకుండా రెవెన్యూ అధికారులు సమస్యలను పరిష్కరించే విధంగా భూభారతి చట్టంలో పొందుపరిచారు.. తహశీల్దార్ స్థాయి నుండి సీసీఎల్‌ఏ స్థాయి వరకు సమస్యలను పరిష్కరించే వెసలుబాటును, ప్రభుత్వం కల్పించిందని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు.. ధరణిలో భూ కొనుగొలు, అమ్మకాలే కాకుండా భూ రికార్డుల్లో పేర్ల మార్పులకు కూడా చాలా ఇబ్బందులు తలెత్తాయని కలెక్టర్ అన్నారు . ధరణిలో నష్టపోయినవారు ఇప్పటికి కొత మందికి పరిష్కారం, న్యాయం జరగలేదని తెలిపారు.,

భూ భారతి చట్టం ద్వారా భవిష్యత్తులోనూ ఎలాంటి సమస్యలు రాకుండా పకడ్బందీగా చట్టాన్ని అమలు చేసినట్లు ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు.. ధరణిలో విఆర్‌ఓ వ్యవస్థను తీసివేయడం ద్వారా గ్రామాలలో రైతుల చిన్న చిన్న భూ సమస్యలు పెరిగిపోయాయి..

# రేవంత్ రెడ్డిపై వ్యాఖ్యలు... హైకోర్టులో కేటీఆర్‌కు భారీ ఊరట

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఊరట లభించింది. ఖానాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం ఉట్నూరు పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. కాంగ్రెస్ మహిళా నాయకురాలు ఆత్రం సుగుణ ఫిర్యాదు మేరకు 2024 సెప్టెంబర్‌లో ఉట్నూరు పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదైంది. మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడుతోందని ఉట్నూరులో జరిగిన ఒక సభలో కేటీఆర్ ఆరోపణలు చేశారు. దేశంలో రాబోయే ఎన్నికల నిధుల కోసం మూసీ ప్రాజెక్టును రిజర్వ్ బ్యాంక్‌లా ఉపయోగించుకోవాలని చూస్తోందని ఆరోపించారు.కేటీఆర్ చేసిన ఆరోపణలపై ఆత్రం సుగుణ ఫిర్యాదు చేశారు. తమ పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగేలా కేటీఆర్ వ్యాఖ్యలు చేశారంటూ

ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థాయిని తగ్గించేలా నిరాధారమైన ఆరోపణలు చేసిన కేటీఆర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కేసును హైకోర్టు తాజాగా కొట్టివేసింది.



విజయేందర్ రెడ్డి.. ప్రజావాణిలో మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్..





డిఆర్వో హరిప్రియతో కలిసి అర్జీలను స్వీకరిస్తున్న అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

# మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణిలో..
# 106 ఫిర్యాదులు..

- డిఆర్ఓ హరిప్రియతో కలిసి అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అర్జీల స్వీకరణ..
- ఫిర్యాదు దారుల సమక్షంలోనే సంబంధిత అధికారులకు దరఖాస్తుల అప్పగింత..
- అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని ఆదేశాలు..



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 21:** సమస్యలు తక్షణ పరిష్కారం కోసం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించే అర్జీలను, కాలయాపన చేయకుండా, ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.. సోమవారం మేడ్చల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియతో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (106) ఫిర్యాదులు అందాయన్నారు.. సంబంధిత శాఖల జిల్లా అధికారులకు బాధితుల సమక్షంలోనే అందజేశారు.. జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి, తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు..

## సత్వర పరిష్కారమే ధ్యేయంగా ప్రజావాణి..

అర్జీల పరిశీలన, సమస్యల పరిష్కారానికి జాప్యం చేయకుండా, వెంటనే పరిష్కరించాలన్న అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు.. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ, ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌కు హైకోర్టులో బిగ్ షాక్!






- ఆయన భారత పౌరుడు కాదని, జర్మన్ పౌరుడని తేల్చి చెప్పిన హైకోర్టు
- రమేశ్ పౌరసత్వంపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిటిషన్ దాఖలు
- తాజాగా విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు సంచలన తీర్పు

**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌కు హైకోర్టులో బిగ్ షాక్ తగిలింది. ఆయన భారత పౌరుడు కాదని, జర్మన్ పౌరుడని తెలంగాణ హైకోర్టు తేల్చి చెప్పింది. ఆయన పౌరసత్వంపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిటిషన్ దాఖలు చేయగా... తాజాగా విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు సంచలన తీర్పును వెల్లడించింది. ఈ సందర్భంగా తప్పుడు పత్రాలతో 15 ఏళ్ల పాటు ప్రభుత్వ అధికారులు, న్యాయస్థానాలను చెన్నమనేని రమేశ్ తప్పుదోవ పట్టించారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆయన పౌరసత్వాన్ని రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని న్యాయస్థానం సమర్థించింది. అలాగే ఆయనను రూ. 30 లక్షల జరిమానా చెల్లించాలని ఆదేశించింది. ఇందులో పిటిషనర్ ఆది శ్రీనివాస్‌కు రూ. 25 లక్షలు, హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీకి రూ. 5 లక్షలు చెల్లించాలని తెలిపింది. న్యాయస్థానం తీర్పుపై అప్పీల్ చేయకుండా తన తప్పును ఒప్పుకుని చెన్నమనేని రమేశ్ రూ. 30 లక్షల ఫైన్ చెల్లించారు.



నాగారం మున్సిపల్ డీఈఈ సుదర్శన్, వర్క్ ఇన్‌స్పెక్టర్‌లు వి.సురేష్, వి.రాకేష్..

# ఏసిబి వలలో.. అవినీతి జలగలు..

- లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకి పట్టుబడిన మణుగూరు సిఐ..
- సీఐకి మీడియేటర్‌గా వ్యవహరించిన ఓ టీవీ రిపోర్టర్ అరెస్ట్..
- మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీకి చెందిన ముగ్గురు ఏసిబి వలలో..
- డీఈఈ సుదర్శన్, అండ్ వర్క్ ఇన్‌స్పెకర్‌లు (ఔట్ సోర్సింగ్) వి.రాకేష్, వి.సురేష్..
- నిజామాబాద్ పంచాయతి రాజ్ ఏఈఈ 7,500 లంచంతో పట్టుబడిన శ్రీనివాస్..
- జనగాం జిల్లా చిలుపూర్ మండల్‌లో రూ.26 వేలు తీసుకుంటూ పట్టుబడిన ఆర్ఐ వినీత్.

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏడుగురు అధికారులు ఏసిబికి చిక్కారు..

**హైదరాబాద్, పెన్ పవర్, ఏప్రిల్ 21:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అవినీతి నిరోధక శాఖ అధికారులు పన్నిన వలలో ఏడుగురు అధికారులు ఉన్నపళంగా పట్టబడ్డారు.. భద్రాది కొత్తగూడెం జిల్లాకు చెందిన మణుగూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సీఐ సతీష్, ఓ తెలుగు చానల్ రిపోర్టర్ గోపి ఏసిబికి చిక్కారు.. ఓ భూ వివాదం కేసులో రూ.4 లక్షలు లంచం డిమాండ్ చేసిన మణుగూరు సీఐ సతీష్, ఒక చానల్ విలేఖరి గోపి మధ్యవర్తిత్వంతో ముందుగా రూ.1 లక్ష తీసుకుంటూ, ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.. మణుగూరు సీఐ సతీష్ కుమార్ గత నెల రోజుల నుంచి ఓ భూ తగాదాలో బాధితులను ఇబ్బంది పెడుతున్నట్లుగా ఫిర్యాదు వచ్చింది.. బాధితులను సిఐ బెదిరించినట్లు తెలుస్తుంది. అయితే సీఐకి మధ్యవర్తిగా మణుగూరు మండల రిపోర్టర్ గోపి వ్యవహరించి, డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నట్లు సమాచారం.. భేరం కుదుర్చుకున్న రూ. 4 లక్షలకు గాను రూ.1 లక్ష సిఐ తీసుకుంటుండగా ఉన్నపళంగా దొరికిపోయారు.. వీరిపై కేసునమోదు చేసిన ఏసీబి అధికారులు ఏ-1 సీఐ సతీష్, ఏ-2 రిపోర్టర్ గోపిపై కేసునమోదు చేశారు..వారిపై సెక్షన్: 318(4), 329(3) బిఎన్ఎస్ అండ్ తెలంగాణ స్టేట్ గేమింగ్ సవరణ చట్టం సెక్షన్ 5 కేసు నమోదు చేశారు.. ఇద్దరినీ అరెస్ట్ చేసి వరంగల్ ఎస్పీఈ,ఎసీబీ కోర్టులో హాజరుపరిచారు..


ఏసిబికి చిక్కిన మణుగూరు సిఐ సతీష్ కుమార్, చానల్ రిపోర్టర్ గోపి..

## నాగారం మున్సిపాలిటీలో ముగ్గురు అధికారులు..

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాగారం మున్సిపాలిటీ ఇంజనీరింగ్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డీఈఈ) సుదర్శన్, వర్క్ ఇన్‌స్పెక్టర్‌లు (ఔట్ సోర్సింగ్) వి.సురేష్, విరాకేష్ రూ.1 లక్ష లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు.. వివరాల్లోకి వెళ్ళితే ఓ కాంట్రాక్టర్ సీసీరోడ్డు పనికి సంబంధించిన రూ.11 లక్షల పెండింగ్ బిల్లును ఆమోదించడానికి డీఈఈ సుదర్శన్ రూ.1.30 లక్షలు డిమాండ్ చేసి, రూ.1 లక్ష తీసుకుంటూ ఏసిబి అధికారులకు ఉన్నపళంగా పట్టబడ్డారు.. ఏసిబి అధికారులు ముగ్గురిని అదుపులోకి తీసుకుని కేసునమోదు చేశారు..

## పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్‌పై ఏసీబి నిఘా..

ఎఫ్.టి.వో (నిధుల బదిలీ ఉత్తర్వులు) పత్రాలపై సంతకాలు చేసేందుకు, ఆర్మూర్ పంచాయతి రాజ్ శాఖలో పనిచేసిన మాజీ సీనియర్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ శర్మ.. ప్రస్తుత నిజామాబాద్ పంచాయతి రాజ్ శాఖలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.. నిధుల బదిలీ పత్రాలపై సంతకం చేసేందుకు గాను రూ.7,500 డిమాండ్ చేయగా, ఫిర్యాదు దారుని రిక్వెస్ట్‌పై రూ.7 వేలు లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులు దాడులు నిర్వహించి ఈఈ శ్రీనివాస్ శర్మను అరెస్ట్ చేశారు..


జనగాం జిల్లా చిల్పూర్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వినీత్ కుమార్..

## ఏసిబి రైడ్స్‌లో చిల్పూర్ ఆర్ఐ వినీత్..

జనగామా జిల్లా చిల్పూర్ మండల రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వర్తించే రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) వినీత్ కుమార్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టబడ్డాడు.. వివరాల్లోకి వెళ్ళితే ఫిర్యాదు దారులకు మ్యుటేషన్ దస్తావేజుకు సంబంధించి, తహాశీల్దార్ నుండి సైట్ వెరిఫికేషన్ నివేదికను అధికారికంగా పొందడానికి ఆర్ఐ వినీత్ కుమార్ రూ.26 వేలు డిమాండ్ చేసి లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులకు పట్టుబడ్డాడు.. ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా సరే లంచం అడిగినట్లయితే ప్రజలు దయచేసి తెలంగాణ అవినీతి నిరోధక శాఖ వారి "టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు డయల్ చేయాలని". "వాట్సాప్ (9440446106) ఫేస్ బుక్, ఎక్స్‌లో (TelanganaACB)" ద్వారా కూడా తెలంగాణ అనిశా ను సంప్రదించవచ్చని సూచించారు... "ఫిర్యాదుధారుల, బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు..


నిజామాబాద్ పంచాయతీ రాజ్ ఈఈ (ఎఫ్.టి.వో) శ్రీనివాస్ శర్మ..

# నైట్ క్లబ్ బౌన్సర్ నుంచి వాటికన్ వరకు... పోప్ ఫ్రాన్సిస్ జీవిత ప్రస్థానం ఇదిగో!

- పోప్ ఫ్రాన్సిస్ (88) కన్నుమూత
- వాటికన్‌లో పోప్ ఫ్రాన్సిస్ తుదిశ్వాస
- పోప్ ఫ్రాన్సిస్ అసలు పేరు జార్జ్ మారియో బెర్గోగ్లియో
- అర్జెంటీనాలో జననం



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ క్యాథలిక్ చర్చి అధినేత పోప్ ఫ్రాన్సిస్ (88) సోమవారం నాడు వాటికన్‌లో కన్నుమూశారు. ఈస్టర్ పర్వదిన శు భాకాంక్షలు తెలిపిన మరుసటి రోజే, ఏప్రిల్ 21న ఆయన తుదిశ్వాస విడిచినట్లు వాటికన్ అధికారికంగా ప్రకటించింది. వాటికన్‌లోని కాసా శాంటా మార్టా నివాసంలో స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 7:35 గంటలకు పోప్ ఫ్రాన్సిస్ స్వర్గస్థులయ్యారని వాటికన్ న్యూస్ తమ వెబ్‌సైట్‌లో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న పోప్ ఫ్రాన్సిస్‌కు ఫిబ్రవరి 18న డబుల్ న్యుమోనియా ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. అప్పటి నుంచి ఆయన ఆరోగ్యం క్షీణిస్తూ వచ్చింది. పోప్ మరణవార్తను అపోస్టోలిక్ ఛాంబర్ కామెర్లెంగో, కార్డినల్ కెవిన్ ఫారెల్ ధృవీకరించారు.

**సాధారణ వ్యక్తి నుంచి పోప్ వరకు అసాధారణ ప్రస్థానం**

పోప్ ఫ్రాన్సిస్ అసలు పేరు జార్జ్ మారియో బెర్గోగ్లియో. ఆయన డిసెంబర్ 1936 17న అర్జెంటీనాలోని బ్యూనస్ ఎయిర్స్‌లో జన్మించారు. ఇటలీ నుంచి వలస వచ్చిన మారియో జోస్ బెర్గోగ్లియో, రెజీనా మరియా సివోరి దంపతుల ఐదుగురు సంతానంలో ఆయనే పెద్దవారు. తండ్రి అకౌంటెంట్ కాగా, తల్లి ఇటాలియన్ వలసదారుల కుమార్తె. క్రైస్తవ మతగురువుగా మారడానికి ముందు, జార్జ్ మారియో బెర్గోగ్లియో పలు సాధారణ ఉద్యోగాలు చేశారు. నైట్‌క్లబ్‌లో బౌన్సర్‌గా, స్కూల్‌లో స్వీపర్‌గా, రసాయన ప్రయోగశాలలో టెక్నీషియన్‌గా పనిచేసినట్లు నివేదికలు చెబుతున్నాయి. 2013లో రోమ్‌లోని ఒక చర్చిలో మాట్లాడుతూ, తాను నేలలు తుడవడం, కెమికల్ ల్యాబ్‌లో పనిచేయడం, హైస్కూల్‌లో బోధించడం, చివరికి క్లబ్బులలో గొడవ చేసేవారిని నియంత్రించడానికి బౌన్సర్‌గా కూడా పనిచేశానని ఆయన గుర్తుచేసుకున్నారు.

అయితే, బౌన్సర్‌గా తన అనుభవాల గురించి లేదా అవి తన నాయకత్వాన్ని ఎలా ప్రభావితం చేశాయనే దానిపై ఆయన వివరాలు పంచుకోలేదు. బదులుగా, సాహిత్యం, మనస్తత్వశాస్త్రాన్ని బోధించడం ద్వారా ప్రజలను తిరిగి చర్చి వైపు ఎలా తీసుకురావాలో నేర్చుకున్నానని ఆయన చెప్పినట్లు వాటికన్ పత్రిక 'ఎల్'ఒస్సెర్వటోర్ రొమానో' పేర్కొంది.


ఆధ్యాత్మిక మార్గం వైపు మళ్లడానికి ముందు, బెర్గోగ్లియో కెమిస్ట్రీ అభ్యసించి, టెక్నికల్ డిప్లొమా కూడా పొందారు. అయితే, తనకు ఎంతమాత్రం పరిచయం లేని, గతంలో ఎన్నడూ కలవని ఒక మతగురువుతో జరిగిన 'ఒప్పుకోలు' తన జీవితాన్ని శాశ్వతంగా మార్చివేసిందని, మతగురువు కావాలనే తన లోపలి పిలుపును అప్పుడే కనుగొన్నానని ఆయన ఒక సందర్భంలో పంచుకున్నారు. 1969 డిసెంబర్ 13న ఆయన జెస్యూట్ ఆర్డర్‌లో మతగురువుగా దీక్ష పొందారు. 1970లలో అర్జెంటీనాలో కఠినమైన నియంతృత్వ పాలన సమయంలో ఆయన ఆ దేశంలో జెస్యూట్ ఆర్డర్‌కు ప్రావిన్షియల్ సుపీరియర్‌గా నాయకత్వం వహించారు.

**చరిత్ర సృష్టించిన 'తొలి' పోప్**

పోప్ ఫ్రాన్సిస్ అనేక 'తొలి' ఘనతలకు ప్రతీక. అమెరికా ఖండాల నుంచి ఎన్నికైన తొలి పోప్ ఆయనే. జెస్యూట్ ఆర్డర్ నుంచి పోప్ పదవిని చేపట్టిన తొలి వ్యక్తి కూడా ఆయనే. పేదలు, అణగారిన వర్గాల పట్ల అపారమైన సేవాభావం కలిగిన సెయింట్ ఫ్రాన్సిస్ ఆఫ్ అస్సిసి స్ఫూర్తితో 'ఫ్రాన్సిస్' అనే పేరును స్వీకరించిన తొలి పోప్ కూడా ఆయనే.

2013లో చారిత్రాత్మకంగా పోప్‌గా ఎన్నిక కావడానికి ముందు, ఆయన కార్డినల్ జార్జ్ మారియో బెర్గోగ్లియోగా బ్యూనస్ ఎయిర్స్ ఆర్చ్ బిషప్‌గా సేవలందించారు. 'ఫ్రాన్సిస్' అనే పేరును ఎంచుకోవడం వినయం, కరుణ, సేవ పట్ల ఆయన నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది. శతాబ్దాల తర్వాత ఐరోపాయేతర ప్రాంతం నుంచి ఎన్నికైన తొలి పోప్ కూడా ఫ్రాన్సిస్ కావడం విశేషం. క్రీ.శ. 731 నుంచి 741 వరకు చర్చిని నడిపిన సిరియాకు చెందిన గ్రెగొరీ-%×××% తర్వాత ఈ ఘనత సాధించిన వారు ఆయనే. గొప్ప మానవతావాదిగా పేరొందిన ఆయన మరణం ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్యాథలిక్ సమాజానికి తీరని లోటు అనడంలో సందేహం లేదు.

# పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత : ఈస్టర్ తర్వాత రోజే విషాదం



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ క్రైస్తవుల మతాధికారి, వాటికన్ సిటీ అధ్యక్షుడు అయిన పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూశారు. ఆయన వయస్సు 88 ఏళ్లు. వాటికన్ సిటీలోని ఆయన నివాసంలో 2025, ఏప్రిల్ 21వ తేదీ ఉదయం కన్నుమూసినట్లు వాటికన్ సిటీ వెల్లడించింది. పోప్ ఫ్రాన్సిస్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు న్నారు. ఆయనకు డబుల్ న్యూమోనియాతో బాధపడుతున్నారు. ఈస్టర్ ముందు రోజు పోప్ ఫ్రావిన్స్ ఆస్పత్రి నుంచి ఇంటికి తిరిగి వచ్చారు. ఇంటికి వచ్చిన 24 గంటల్లోనే.. ఆయన కన్నుమూసినట్లు వెల్లడించారు వాటికన్ కామెరెలెంగో కార్డినల్ కెవిన్ ఫారెల్. అర్జెంటీనాలోని బ్యూనస్ ఎయిర్స్ లో పుట్టిన జార్జ్ మారియో బెర్గోగ్లియో.. కేథలిక్ చర్చ ఫాదర్ గా తన జీవితాన్ని ప్రారంభించారు. పోప్ గా ఎన్నికైన మొదటి లాటిన్ అమెరికా వ్యక్తిగా పోప్ ఫ్రావిన్స్ కావటం విశేషం. వాటికన్ సిటీలో.. క్రైస్తవుల మత గురువుగా ఆయన 2013లో పోప్ బాధ్యతలు స్వీకరించారు. పోప్ గా తన జీవిత కాలంలో.. సామాజిక న్యాయం, పేద వర్గాలకు న్యాయం చేయటంపై ఎక్కువ దృష్టి పెట్టారు. మతాధికా రుల్లో ఆర్థిక పారదర్శకత, అధికారాల దుర్వినియోగంపై ఎక్కువగా శ్రద్ధ పెట్టిన పోప్ ఫ్రావిన్స్.. ఆ దిశగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు. కొన్ని సంవత్సరా లుగా పోప్ ఫ్రావిన్స్ చాలా సార్లు ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారు. న్యూమోనియా, శ్వాసకోశ సంబంధమైన అనారోగ్యంతో బాధపడుతున్నారు. అనారోగ్యం ఉన్నప్పటికీ విధుల్లో చురుగ్గా ఉండేవారు. ఫైప్ ద్వారా శ్వాస తీసుకుంటూ చాలా సార్లు తన భక్తులకు దర్శనం ఇచ్చేవారు పోప్ ఫ్రావిన్స్.

## సిద్దేశ్వర కు ఎలాంటి ప్రాణ హాని జరిగిన కేంద్రం బాధ్యత వహించాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**

ఇరవై రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వర్ దీక్షపై కేంద్రం స్పందించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.సిద్దేశ్వర కు ఎలాంటి ప్రాణ హాని జరిగిన కేంద్రం బాధ్యత వహించాలన్నారు.తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు విద్యా, ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్లు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తమిళనాడు తరహా లో 9వ షెడ్యూల్లో చేర్చి బీసీ రిజర్వేషన్ల కు రాజ్యాంగ భద్రత కల్పించాలనే ప్రధాన డిమాండ్ తో బీసీ హిందూ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ గత 20 రోజులుగా ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారని, తక్షణమే కేంద్ర ప్రభుత్వం వారితో చర్చించి ఆయన దీక్షను విరమింప చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేడు ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును, రాష్ట్ర గవర్నర్ కూడా ఆమోదించి రాష్ట్రపతికి పంపించి వారం రోజులు గడుస్తుందని ఈ బిల్లుపై ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం చాలా విచారకరమన్నారు రాష్ట్ర అసెంబ్లీలో చేసిన బిల్లుకు రాష్ట్ర బిజెపి మద్దతు తెలిపిందని, కానీ కేంద్ర బిజెపి మాత్రం రాష్ట్ర బిజెపి నిర్ణయానికి విరుద్ధంగా బీసీ బిల్లును ఆమోదించకపోవడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు బిజెపి పార్టీ ఒకే పార్టీ ఒకే విధానం ఉన్నట్లయితే ఇప్పటికైనా స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.బీసీ ఉద్యమకారుడు, బీసీల డిమాండ్ల సాధన కోసం గత 20 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష దేశ రాజధాని ఢిల్లీలో చేస్తున్న కనీసం నిరాహార దీక్ష చేస్తున్న నాయకులతో చర్చించకపోవడం అత్యంత బాధాకరమన్నారు ఇప్పటికే నిరాహార దీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వర ఆరోగ్యం క్షీణించిందని, తక్షణమే కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు సిద్దేశ్వర తో మాట్లాడి దీక్ష విరమింప చేసేలా చర్యలు తీసుకోవాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. బత్తుల సిద్దేశ్వర ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తుందని, ఈ దశలో కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే ఆయనకు ప్రాణ అని కలిగే ప్రమాదం ఉందని శ్రీనివాస్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు బీసీ ఉద్యమకారుని ప్రాణాలకు హాని జరిగితే కేంద్ర ప్రభుత్వం రాజకీయంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు రెండు రోజుల్లోనే సిద్దేశ్వర కు మద్దతుగా హైదరాబాదులో అఖిలపక్ష పార్టీలు, బీసీ సంఘాలు, కుల సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి దేశవ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుడుతామని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు

## అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడుగా కొలెపాక స్వామి

**హైదరాబాద్ పెన్ పవర్:**కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన కొలెపాక స్వామి డా బీ ఆర్ అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడుగా నియామకం అయినట్లు అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గజ్జెల కాంతం నియామక పత్రం అందజేశారు. గతంలో గంగాధర మండలం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడుగా కొంత కాలం క్రమశిక్షణతో పనిచేయడంతో తనను గుర్తించి కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నియామక పత్రం కొలెపాక స్వామికి అందజేశారు.ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన బీ ఆర్ అంబేద్కర్ యువజన తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గజ్జెల కాంతం, రాష్ట్ర నాయకులు సుద్దాల లక్ష్మణ్,గజ్జెల ఆనందరావు,రోమాల రమేష్,మీసాల సాయిలు, ప్రభాకర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు లత ,మాజీ జడ్పీటీసీ కొండ స్వరూప పలువురు రాష్ట్ర, జిల్లా, గంగాధర మండల బీ ఆర్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించారని ఆ నమ్మకం కాపాడుకోని జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన అంబేద్కర్ ఆశయాలను , సిద్ధాంతాలను తీసుకుని వెల్లి బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## శాతవాహనలో ఉర్దూ విభాగంలో ఆశ్రా తస్నీమ్ కి పరిశోదక పట్టా

**హైదరాబాద్ పెన్ పవర్:**శాతవాహన విశ్వవిద్యాలయంలో విశ్వవిద్యాలయ కళలు, సామాజికశాస్ర కళాశాల లోని ఉర్దూ విభాగంలో డాక్టరేట్ డిగ్రీని పరిశోధక విద్యార్థిని ఆశ్రా తస్నీమ్ అందజేశారు. ఆమె పరిశోధన గ్రంథం హైదరాబాద్ మే కాథూన్ షోరా అజాదీ కే బాద్ మే ( హైదరాబాద్ లో కవయిత్రులు, స్వాతంత్రననతర%శీ%) అనే పరిశోదక అంశం తీసుకొని డా. నజిముద్దిన్ మునావర్ పర్యవేక్షణలో పరిశోదన చేసి మౌఖిక పరీక్షలో నిరూపించించిన గ్రందానికి డాక్టరేట్ డిగ్రీకి (పరిశోధక పట్టాకు) అర్హత సాధించినట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డా. డి.సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ డిగ్రీకి పర్యవేక్షణ వహించిన ఉర్దూ విభాగ బి ఓ ఎస్ ( సభాపతి, ఉర్దూ అధ్యయన మండలి) డా. నజిముద్దీన్ మునావర్ కు, విశ్వవిద్యాలయ ఉపకులపతికి,రిజిస్ట్రార్ కి, ఉర్దూ విభాగఆధిపతికి, కళాశాల ప్రాచార్యులకి, అధ్యాపకులకు పరిశోధక విద్యార్థిని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ బహిరంగ మౌఖిక పరీక్షకు హాజరైన అధికారులు, అధ్యాపకులు, పరిశోదకులు, విద్యార్థులు ఆమెకు అభినందనలు తెలియజేసారు.

## అందుబాటులోకి తొలి స్మార్ట్ ఎల్పీజీ వ్యవస్థ

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలో వాణిజ్య ,పారిశ్రామిక రంగంతో పాటు గృహాలకు గ్యాస్ వ్యవస్థను ,పరిష్కార మార్గాలు అందిస్తున్న పూణె గ్యాస్ సంస్థ హైదరాబాద్ లో కొత్త ఎక్స్ పీరియన్స్ సెంటర్ ను అందుబాటులోకి తీసుకువచ్చింది. హైదరాబాద్ సనత్ నగర్ లో ఏర్పాటు చేసిన పూణె గ్యాస్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ ను నీలోఫర్ కేఫ్ వ్యవస్థాపకులు బాబు రావు ప్రారంభించారు . సహజ వాయవుతో పీఎన్జీ గ్యాస్ ను అందించడం వల్ల అగ్ని ప్రమాదాలు జరగవని ఆయన తెలిపారు . నీలో ఫర్ కేఫ్ లలో సైతం పీఎన్జీ ఆధారిత గ్యాస్ వ్వయస్థను ఏర్పాటు చేసుకుంటున్నట్లు ఆయన తెలిపారు .ప్రపంచంలోనే తొలి స్మార్ట్ ఎల్పీజీ వ్యవస్థను ...అందబాటులోకి తీసుకువచ్చామని పూణె గ్యాస్ ఈడీ జెసల్ సంపత్ తెలిపారు.ఏపీలో లక్ష 41 వేలు ,తెలంగాణలో లక్ష 16 వేల పారిశ్రామిక, వాణిజ్య కస్టమర్లు ఉన్నారని తెలిపారు .వినియోగదారుల ఇంధన ఖర్చులను తగ్గించుకునేందుకు పూణె గ్యాస్ సంస్థ దేశ వ్యాప్తంగా ఎక్స్ పీరియన్స్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు .

# సముద్రంలో ఈది తనదైన ముద్ర వేసిన సిద్ధార్థ బంగారు!

### వెస్సో ట్రస్ట్ సామాజిక సేవా సంస్థ హర్షం

**హైదరాబాద్ ఏప్రిల్ 21 పెన్ పవర్:** గోవా కరెన్జెలెం బీచ్ లో జల క్రీడల జాతీయ సంస్థ నిర్వహించిన గోవా అక్వాటిక్ క్రాన్ 2025 ఒక కి.మీ ఓపెన్ ఓషన్ పోటీలో దేశం నలుమూలల నుంచి పాల్గొన్న 159 మంది ఈతగాళ్లలో 9వ స్థానం సాధించి సిద్ధార్థ బంగారు(28) తన ప్రతిభను చాటడపట్ల వెస్సో ట్రస్ట్ సామాజిక సేవా సంస్థ హర్షం వ్యక్తం చేసింది. ఇంతకు ముందు 2024 డిసెంబరులో సిద్ధార్థ తన స్నేహితుడు రంజిత్తో కలిసి హిమాలయాల్లోని చంద్రశీల శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించాడు. 2022 ఆగస్టు 22న ప్రారంభమైన తన అఖిల భారత సైకిల్ యాత్రలో, 11 నెలల్లో సుమారు 11,000 కిలోమీటర్లు ఒంటరిగా ప్రయాణించి, దేశంలోని 29 రాష్ట్రాలను తిరిగి వచ్చిన సిద్ధార్థ, ఈ సాహస యాత్రతో అపారమైన శారీరక, మానసిక స్థైర్యాన్ని ప్రదర్శించాడు, యువతకు ఆదర్శ ప్రాయంగా నిలిచాడు.సముద్రం, రహదారులు, పర్వతాలు %-% ఇలా ఎక్కడైనా సిద్ధార్థ బంగారు అడుగు పెడితే అది యువతరానికి ఒక స్ఫూర్తిగా మారుతుంది.ఓయూ అనుబంధ కాలేజీలో ఎంబీఏ పూర్తి చేసిన సిద్ధార్థ ప్రస్తుతం కోపార్ట్ ఇండియా లో సీనియర్ బిజినెస్ అసోసియేట్ గా పని చేస్తున్నాడు.శేరిలింగంపల్లి సుదర్శన్ నగర్ కాలనీలో నివసిస్తున్న సిద్ధార్థ తల్లి సుమలత గృహిణి గాను, తండ్రి డాక్టర్ శ్రీనివాస్ బంగారు యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్లో అసిస్టెంట్ రిజిస్ట్రార్ గాను మరియు వెస్సో ట్రస్ట్ సామాజిక సేవా సంస్థలో సెక్రెటరీగాను తమ విధులు నిర్వహిస్తున్నారు.

# అలా చేయకపోతే..నష్టపోయేది రైతులే: తుమ్మల



**నిజామాబాద్ ఏప్రిల్ 21 పెన్ పవర్:** తెలంగాణకు పసుపుపారాణి లాంటిది నిజామాబాద్ జిల్లా అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నిజామాబాద్లో రైతు మహోత్సవాన్ని ఆయన మరో మంత్రి జూపల్లితో కలిసి ప్రారంభించారు. పసుపు పంటకు మద్ధతు వస్తేనే.. పసుపురైతు తలెత్తుకుని ఉండగలడు అని పేర్కొన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాల్లో తెలంగాణకు సాటివచ్చే రాష్ట్రం మరొకటి లేదని.. రైతులకు రూ.2 లక్షలు వరకు ఒకే విడతలో రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు.కొన్ని కారణాల వల్ల రైతు భరోసా అర్ధంతరంగా నిలిచిపోయిందని అన్నారు. మిగిలిన రైతులకు కూడా త్వరలో రైతుభరోసా నిధులు ఖాతాల్లో వేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చిన మిగతా అన్ని పథకాలను నిలిపివేసిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు వ్యవసాయ మంత్ర పరికరాలను ఇవ్వలేదని.. ఈ ప్రభుత్వం ఇస్తోందని అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని.. నష్టాలు వస్తున్నప్పటికీ.. అన్ని పంటలను మద్దతు ధరకు రాష్ట్ర ప్రభుత్వం కొనగోలు చేస్తోందని తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఆయిల్పామ్ సాగు చాలా పెరగాల్సి ఉంది%ొ% ప్రతి జిల్లాలో ఆయిల్పామ్ పరిశ్రమ ఏర్పాటు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకున్నది పేర్కొన్నారు.ఆయిల్పామ్ సాగు చేయకపోతే రైతులే నష్టపోయే పరిస్థితి వస్తుంది తెలిపారు. 4 ఎకరాల వరి సాగుతో వచ్చే లాభం ఎకరం అయిల్పామ్ తోటలో వస్తుందని.. దేవరకొండలో ఒక రైతు కుంకుడుకాయల సాగుతో రూ.6 లక్షలు సంపాదిస్తున్నారని వివరించారు.

# ఆ రెండు సెక్యూలర్ పార్టీలు ఎలా అవుతాయి: కిషన్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పోటీచేయకుండా మజ్లిస్కు అండగా ఉంటున్నాయని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఎన్నికైన కార్పొరేటర్లను ఓటువేయకుండా బిఆర్ఎస్ బెదిరిస్తోందని దుయ్యబట్టారు. నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇది ఓటేసి గెలిపించిన ప్రజలను అవమానించడమేనని చురకలంటించారు. ఎంఐఎం కోసం ప్రజలు బిఆర్ఎస్, కాంగ్రెస్కు ఓటేయలేదని ధ్వజమెత్తారు. మతోన్మాద మజ్లిస్కు మద్దతు ఇస్తున్న ఈ రెండు పార్టీలు సెక్యూలర్ పార్టీలు ఎలా అవుతాయని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.



హైదరాబాద్ ఎంఎల్ సి ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మజ్లిస్ తో కాంగ్రెస్ కుమ్మక్కైందని, బిఆర్ఎస్, మజ్లిస్, కాంగ్రెస్ పార్టీల నిజ స్వరూపం బయటపెట్టాలనే బిజెపి పోటీ చేస్తుందని కిషన్ రెడ్డి వివరించారు. బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లపై మాజీ సిఎం కెసిఆర్ కు నమ్మకం లేకపోవడంతోనే ఓటింగ్ కు వెళ్లొద్దని చెబుతున్నారని మండిపడ్డారు.

# మాజీ డీజీపీ కాళ్లు చేతులు కట్టేసి కారం చల్లారు

## ఆపై నూనె పోసి కూతురుతో కలిసి భార్య కిరాతకం



హైదరాబాద్ పెన్ పవర్:కర్ణాటక రాష్ట్ర మాజీ డీజీపీ ఓం ప్రకాశ్ హత్యకు గురయ్యారు. బెంగళూరులోని హెచ్ఎస్ఆర్ లేఅవుట్ లోని తన నివాసంలో ఆయన హత్యకు గురయ్యారు. సాయంత్రం ఓం ప్రకాశ్ భార్య పల్లవి పోలీసులకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. హెచ్ఎస్ఆర్ లే అవుట్ పోలీసులు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి మాజీ డీజీపీ ఇంటికి చేరుకున్నారు. రక్తపు మడుగులో ఓం ప్రకాశ్ విగతజీవిగా పడి ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. భార్య, కుమార్తెను బయటకు రావాలని పోలీసులు కోరినా చాలాసమయం పాటు వారు పై అంతస్తులోనే ఉండడం మరిన్ని అనుమానాలకు కారణమవుతోంది. దీంతో భార్య హతమార్చి ఉంటా రని పోలీసులు ప్రాథమికంగా భావి స్తున్నారు. నగర పోలీస్ కమిషనర్ బీ దయానంద్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సెయింటాన్స్ ఆసుపత్రికి తరలించారు.ఓం ప్రకాశ్ 1981 బ్యాచ్ ఐపీఎస్ అధికారి కాగా... 2015లో కర్ణాటక 38వ డీజీపీగా పనిచేశారు. రిటైర్మెంట్ తర్వాత బెంగళూరులోనే నివసి స్తున్నారు.భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవని పోలీసుల విచారణలో తేలింది... దీంతో భార్య, కుమార్తెను పోలీసులు విచారణ నిమిత్తం పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కొన్ని రోజులుగా గొడవలు తారస్థాయికి చేరినట్టు తెలుస్తోంది. కుటుంబ సభ్యులు కాకుండా ఇంటికి ఎవరూ రాలేదని గుర్తించిన పోలీసులు మృతికి వారే కారకులై ఉంటారని భావిస్తున్నారు. ఓం ప్రకాశ్ భార్య పల్లవి మూడు రోజులక్రిందట ఐపీఎస్ ఫ్యామిలీ వాట్సప్ గ్రూప్లో చేసిన మెసేజ్ సర్వత్రా చర్చనీయాంశం అవుతోం ది. ఇంట్లో భర్త తుపాకీతో తిరుగు తున్నాడని, నన్ను, కుమార్తెను వేధిస్తున్నాడని.... షూట్ చేస్తా నంటూ బెదిరిస్తున్నట్లు మెసేజ్ లో పేర్కొన్నారు. తన భర్తపై సుమో టోగా కేసు నమోదు చేయాలని మెసేజ్లో డిమాండ్ చేశారు. భార్యాభర్తల మధ్య వివాదానికి ప్రధానంగా ఆస్తి వ్యవహారాలే కారణంగా తెలుస్తోంది.

# రచ్చపల్లి యాదవ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



హైదరాబాద్ పెన్ పవర్:మంథని మండలం రచ్చపల్లి గ్రామంలో యాదవ సంఘం నాయకులు సోమవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడానికి తీర్మానించి ఎన్నికల అధికారిగా శివ ప్రసాద్ ను నియమించి ఆయన ఆధ్వర్యంలో 9 మంది సభ్యులతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సింగనవేన మల్లేష్ యాదవ్,
ఉపాధ్యక్షులుగా ఏదండ్ల సమ్మయ్య. ప్రధాన కార్యదర్శిగా అసరి నాగరాజు, డైరెక్టర్లుగా కనవేన కొమురయ్య,జగిరి సంజీవ్, కొడారి కుమార్, సింగనవేన ఓదెమ్మ, కన్నావేన రజిత,కనవేన రమేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు సింగనవేన మల్లేష్ యాదవ్ మాట్లాడుతు యాదవ్ సంఘ సభ్యుల కోసం ప్రభుత్వం నుండి ఏలాంటి ఉపాధి అవకాశాలు వచ్చిన సమన్వయంతో లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తానన్నారు. నాకు అవకాశం కల్పించిన మా యాదవ్ సంఘం నాయకులకు సభ్యులకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో రచ్చపల్లి యాదవ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలి

జగిత్యాల,ఏప్రిల్ 21: పెన్ పవర్: కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మెట్పల్లి మండలంలోని మెట్ల చిట్టాపూర్ మహిళా సమాఖ్య ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ముత్యంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలని , నాణ్యత ప్రమాణాలు రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని ఎలక్ట్రికల్ తూకం ఎప్పటికప్పుడు డేటా ఎంట్రీ చేయాలని తెలిపారు
ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ వడగళ్ల పడుతాయి కాబట్టి తాటి పత్రర్లు అందుబాటులో తాగునీరు ఉండేలా చూడాలన్నారు.ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం తరలింపు అంశంలో రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలను కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ డాటా ఎంట్రీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాల్ 2320 రూపాయల, సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్ 2300 రూపాయలు ఉంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకువచ్చిన సీరియల్ నెంబర్ ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేపట్టాలని అన్నారు.జిల్లా కలెక్టర్ వెంట మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్,డిఆర్డిఒ పిడి రఘువరన్, ఎంపీడీవో,ఎమ్మార్వో శ్రీనివాస్, సివిల్ సప్లై అధికారులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లో దోపిడి కత్తులతో బెదిరించి ఆరు తులాల బంగారం చోరీ

రంగారెడ్డి: పెన్ పవర్:రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టపగలే దొంగలు బరితెగించారు. బండ్లగూడ జాగీర్ %ాదు% కాలనీ లోని షాకేర్ అలీ అనే వ్యక్తి ఇంట్లోకి స్విఫ్ట్ కారులో వచ్చిన 5 మంది సభ్యుల దొంగల ముఠా ఇంట్లోకి చొరబడ్డారు. షాకేర్ అలీ,తబసుమ్ దంపతులను కత్తులతో బెదిరించి బీరువాలో ఉన్న 6 తులాల బంగారం,20 తులాల వెండి,20 వేల రూపాయల నగదు రెండు సెల్ ఫోన్లు ఎత్తుకెళ్లారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన రాజేంద్రనగర్ పోలీసులు నిందితుల కోసం 5 బృందాలతో గాలిస్తున్నట్లు ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు. సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితుల కోసం గాలిస్తున్నామన్నారు.

# గ్రీవెన్స్ డే - బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు



జగిత్యాల, పెన్ పవర్: గ్రీవెన్స్ డే – బాధితుల సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆన్నారు. జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా, సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని, ప్రతి కేసుపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

# డిబిఆర్ మిల్లు లో మహిళ అస్తిపంజరం

హైదరాబాద్: పెన్ పవర్:లోయర్ ట్యాంక్ బండ్ డిబిఆర్ మిల్లు లో దోమలగూడ పోలీసులు గుర్తుతెలియని మహిళ మృతదేహం స్వాధీనం చేసుకున్నారు. ఆరు నెలల క్రితం హత్య చేసి డిబిఆర్ మిల్ మూడో అంతస్తులు ఉన్న సంపులో దుండగులు పడవేసినట్లు అనుమానిస్తున్నారు. మహిళ మృతదేహం అస్తిపంజరంగా మారింది. ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. డిబిఆర్ మిల్లు లో నీటి సంపులో మహిళా మృతదేహాన్ని సెక్యూరిటీ చూసి పోలీసులకు సమాచారం అందించారు.

# తెలంగాణ 300 వందలకే ఇంటింటికీ ఇంటర్నెట్

**హైదరాబాద్ పెన్ పవర్:**భారత్ నెట్ ప్రాజెక్టులో భాగంగా తెలంగాణలోని పట్టణ ప్రాంతాల్లో 30 లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో 63 లక్షల గృహాలకు 2025 చివరి నాటికి రూ.300కే ఇంటర్నెట్ కనెక్షన్ ఇచ్చేందుకు రాష్ట్ర ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ కసరత్తు చేస్తోంది.12,751 గ్రామ పంచాయతీలను ఆప్టిక్ ఫైబర్ కేబుల్ తో అనుసంధానం చేయనుంది. ఈ మేరకు టి-ఫైబర్ పనులను త్వరగా పూర్తిచేసి, 2028 నాటికి రూ.500 కోట్ల ఆదాయం పొందాలని ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ భావిస్తోంది.

# సంపంగి గెడ్డ బ్రిడ్జి ప్రారంభించిన మంత్రి సంధ్యారాణి

**హైదరాబాద్ పెన్ పవర్:**మండలంలోని పరిశీల రోడ్డు సంపంగి గడ్డ బ్రిడ్జి నాలుగు కోట్ల నలభై లక్షల వ్యయంతో నిర్మించిన బ్రిడ్జిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరి గ్రామల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆమె చెప్పారు. ప్రతి మారుమూల గ్రామాలలో సైతం రోడ్లు మంజూరు చేసి నిర్మించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వం దేనని ఆమె చెప్పారు. బ్రిడ్జి ఉండటంతో పరిధిలో ఉన్న గ్రామాల గిరిజన సమస్యలు కొన్ని తొలగినట్లేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి. శ్రావణ్ కుమార్, ఆర్టీసీ విజయనగరం రీజినల్ చైర్మన్, అరకు ఇన్చార్జి దొన్నుదొర, అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్, ఇన్చార్జి పీవో అభిషేక్ గౌడ్, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, కితలంగి సర్పంచ్ వరబోయిన సుబ్బారావు ఎంపీటీసీ దేవి నియోజకవర్గ కూటమి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి బొర్ర నాగరాజు సివేరి అబ్రహం అరకు పార్లమెంట్ కోశాధికారి వంతాల నాగేశ్వరరావు మాజీ ఎంపీటీసీ సాకేరీ అర్జున్ మాజీ సర్పంచ్ బోయిన పొత్తి పాండురంగ తుడుము సుబ్బారావు ఓనిగేల రాంబాబు నాయకులు, మండల నాయకులు, ఆయా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగం నుంచి తీసేశారని ఏఐజీ ఆస్పత్రి పైకి ఎక్కిన మహిళ

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లో బిజీగా ఉండే బంజారాహిల్స్ ఏరియాలో రెండున్నర గంటల పాటు హైడ్రామా నడిచింది. ఓ యువతి ఏఐజీ ఆస్పత్రి టెర్రస్ పైకి ఎక్కింది. అక్కడ్నుంచి దూకేస్తానని బెదిరించింది. దాంతో ఆ రోడ్ పై వెళ్లేవారు ఏమవుతుందోనని ఉత్కంఠకు గురయ్యారు. పోలీసులు వచ్చారు. ఆస్పత్రి సిబ్బంది ఎవరూ తన దగ్గరకు రావొద్దని.. ఆమె ముందుగానే హెచ్చరించింది. ఫోన్లతో సంప్రందిపులు జరిపింది. ఆమె భవనంపైకి ఎక్కి దూకుతానని బెదిరిస్తున్న వైనం వైరల్ కావడంతో యాజమాన్యం కూడా స్పందించింది. భవనం పైకి ఎక్కిన మహిళను శివలిల గా గుర్తించారు. అదే ఆస్పత్రిలో ఆమె టెంపరరీ ఉద్యోగం చేశారు. అయితే ఇటీవల ఆమె ఉద్యోగం తొలగించారు. ఈ కారణంగా ఆమె ఆస్పత్రి భవనంపైకి ఎక్కి.. తన ఉద్యోగం తనకు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లుగా తెలుస్తోంది. ఈ అంశంపై ఆమె టెర్రస్ పైనే నిలబడి రెండు గంటల పాటు చర్చలు జరిపారు.ఆమె డిమాండ్లపై యాజమాన్యం సానుకూలంగా స్పందించడంతో ఆమె కిందకు దిగి వచ్చారు. దీంతో ఈ వ్యవహారంలో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. బంజారా హిల్స్ లోని సిటీ సెంటర్ పక్కన ఏఐజీ ఆస్పత్రిని కొత్తగా నిర్మిస్తున్నారు. ఆ ప్రాంతం ఎప్పుడూ ట్రాఫిక్ తోబిజీగా ఉండే ఏరియా క్షావడంతో ఆమె కారణంగా ట్రాఫిక్ చాలా సేపు అంతరాయం ఏర్పడింది.

# భూ భారతి చట్టం లో సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలి



**హైదరాబాద్ పెన్ పవర్::**భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఎం. మను చౌదరి పాల్గొన్నారు. ముందుగా భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను జిల్లా అదనపు కలెక్టర్ రైతులకు ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. గతం లో ఎంతో మంది భూ సమస్యలు ఎదుర్కున్న విషయాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మేధావులు, ప్రజలు, ఇతలరులందరితో చర్చించి సలహాలు, సూచనలు స్వీకరించి 14 ఏప్రిల్ 2025 తేదీ నాడు ఈ భూ భారతి చట్టం అమలులోకి తెచ్చింది.

ఈ చట్టం లో అందరికీ అనుకూలంగా ఉండడం కోసం కొన్ని మార్పులు చేశారు.

సాదా బైనామా లో తెల్ల కాగితం మీద భూ విక్రయాలు జరిగిన వాటి గూర్చి భూ భారతి లో కొత్త చట్టం తీసుకొచ్చారు. దీనికి సంబంధించిన ప్రక్రియ గూర్చి అధికారులు మీకు క్లుప్తంగా విని మీకున్న సందేహాలు తెలిపితే నివృత్తి చేస్తారు.

రెవెన్యూ రికార్డు లో ఒకరి పేరు మీది ఇంకొకరి రావడం, వారసత్వ పరమైన వాటికి ఈ చట్టం లో వెసులుబాటుతో పాటు డాక్యుమెంట్ వెరిఫై మరియు ఫీల్డ్ ఎంక్వైరీ చేసి, ఇరు వర్గాలను పిలిపించి ఇద్దరీ వద్ద డాక్యుమెంట్ వెరిఫై చేసి నిర్ణిత కాల వ్యవధిలో పరిష్కరించే అవకాశం ఈ చట్టం లో కల్పించారు. భూమికి సంబంధించిన ఎలాంటి విషయాలైనా జిల్లా లో ఆర్డీవో, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలో జరుగుతాయి.

మనిషికి ఆధార్ భూమికి భూ దార్ కార్డ్ అని భూమి యొక్క హద్దులు జిపీఆర్ ఎస్, లో పొందుపరిచే విధంగా పగడ్బండిగా ఉంచడం లో ఈ చట్టం భూ దార్ కార్డ్ ఉపయోగ పడుతుందని దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని తెలిపారు.భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.

గ్రామ స్థాయిలో మెయింటైన్ చేసే రికార్డ్స్, పట్టేదార్, రైతు, ఇతరులు రికార్డు కావాలని అప్లై చేసుకుంటే నిర్ణీత కాల వ్యవధిలో తీసుకునే వెసులుబాటు ఈ చట్టం లో ఉంది.భూ భారతి చట్టం లో ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని వ్యక్తిగత సమస్యలు ఉన్న యెడల ప్రతి సోమవార%శీ% నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వేస్తే నాతో పాటు అందరూ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ సమావేశం లో ఆర్డీఓ సదానందం, మండల స్పెషల్ ఆఫీసర్ గణేష్ రామ్, తహసిల్దార్ ఉదయ శ్రీ, ఎంపీడీవో, మండల ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# చెన్నమనేనికి ప్రభుత్వ బెనిఫిట్స్ ఆపేయాలి- ఆది శ్రీనివాస్



**హైదరాబాద్ పెన్ పవర్:**

వేములవాడ 15 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో న్యాయం గెలిచిందని పిటిషనర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. చెన్నమనేని రమేష్ తప్పుడు ధ్రువ పత్రాలతో న్యాయస్థానాలను, ప్రభుత్వాలను మోసం చేశారని... ఆయనపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో హైకోర్టు చెన్నమనేని రమేష్ భారత దేశ పౌరుడు కాదని తీర్పు ఇచ్చిందన్నారు. దాంతో పాటు 15 ఏళ్ల పాటు న్యాయస్థానాల్లో పోరాటం చేస్తున్న తనకు 25 లక్షల రూపాయలు, లీగల్ సెల్ కు 5 లక్షల రూపాయలు చెల్లించాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం తెలిసిందే.హైకోర్టు తీర్పుతో ఈరోజు చెన్నమనేని రమేష్ 25 లక్షలు తన లాయర్ల ద్వారా ఆది శ్రీనివాస్‌కు డీడీ అందించారు. దాంతో పాటు కోర్టు తీర్పు ప్రకారం 5 లక్షల రూపాయలు తన లీగల్ సెల్ కు కూడా చెల్లించారని ఆది శ్రీనివాస్ తెలిపారు. చెన్నమనేని రమేష్ 4 సార్లు ప్రజలను మోసం చేసి గెలిచారని.. ఆయనపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై డీజీపికి ఇదివరకే ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సిఐడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చాలా ఏళ్ల నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తూ వేములవాడ ప్రజలను మోసం చేసినందుకు చెన్నమనేని రమేష్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 2009 నుండి 2023 వరకు మోసం చేసి గెలిచినందున, ఆయన ఎమ్మెల్యే కాదని గెజిట్ నోట్ విడుదల చెయ్యాలని ఆది శ్రీనివాస్ కోరారు. మాజీ ఎమ్మెల్యే కూడా కాకుండా అతనికి ప్రభుత్వం నుంచి ఎలాంటి బెనిఫిట్స్ రాకుండా చూడాలన్నారు. మోసం చేసి గెలిచిన వ్యక్తి కనుక ఆ సమయంలో ఎమ్మెల్యే కాదు అని హైకోర్టు స్పష్టం చేసిందని, దాంతో ఆయన మాజీ ఎమ్మెల్యే ఎలా అవుతారని ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. ఇన్నాళ్లపాటు న్యాయపోరాటం చేస్తున్న తన కేసును వాదించిన సీనియర్ కౌన్సిల్ వి. రవి కిరణ్ రావు, రోహిత్ రావు లకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌కు గత ఏడాది డిసెంబర్ నెలలో బిగ్ షాక్ తగిలింది. పౌరసత్వం కేసులో ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. ఆయన జర్మనీ పౌరుడేనని, ఇన్నాళ్లు మోసం చేశాడని ఉన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. జర్మనీ పౌరుడిగా ఉంటూనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారని కోర్టు స్పష్టం చేసింది. తప్పుడు డాక్యుమెంట్లతో గత 15 ఏళ్లుగా ప్రభుత్వాలు, న్యాయస్థానాలను తప్పుదోవ పట్టించారని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఇన్నాళ్లు మోసం చేసిన చెన్నమనేని రమేష్ కు హైకోర్టు రూ.30 లక్షల జరిమానా విధించింది. ప్రస్తుత విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు రూ.25 లక్షలు, లీగల్ సర్వీసెస్ అథారిటీకి రూ.5 లక్షలు చెల్లించాలని హైకోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది.

చెన్నమనేని రమేశ్ తప్పుడు ధ్రువపత్రాలు, సమాచారంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నారంటూ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ పలు మార్లు కోర్టును ఆశ్రయించారు. చెన్నమనేని రమేశ జర్మనీ పౌరుడని, ఆయన ద్వంద్వ పౌరసత్వం కలిగి ఉన్నారని ఆది శ్రీనివాస్ దాఖలు చేసిన పిటిషన్ విచారణ సాగింది. ఈ క్రమంలో రెండేళ్ల కిందట కేంద్ర హెూంశాఖ చెన్నమనేని రమేష్ భారత పౌరసత్వాన్ని రద్దు చేయడం తెలిసిందే. దీన్ని చెన్నమనేని హైకోర్టులో సవాల్ చేసినా ప్రయోజనం లేకపోయింది. అన్ని డాక్యుమెంట్స్ పరిశీలించిన హైకోర్టు ఆయన జర్మనీ పౌరుడని, ఆయన ఎన్నికల చెల్లదని గతంలోనూ ఎమ్మెల్యేగా పరిగణించకూడదని తీర్పు వెలువరించింది.